# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-04-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఒంటిమిట్ట కోదండ రామాలయంలో రేపు నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు.**
2. **రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితోపాటు సంక్షేమానికి సమ ప్రాధాన్యతన ఇస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరా జు శ్రీనివాస వర్మ అన్నారు.**
3. **గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలోని పార్కులను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.**
4. **విద్యార్థులుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.**
5. **కేంద్రప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి సహకారం అందిస్తోందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు.**

==========================

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయంలోజరిగే శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రేపు సీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలును సమర్పిస్తారు. రేపు సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు జరిగే ఈ కళ్యాణోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా, ఈ నెల 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి

-------------------------

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 6 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న కచ్చా రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి మంత్రి ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, భీమవరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. 3 కోట్ల 20 లక్షల రూపాయలతో బస్ డిపో నుండి కుమ్ముదవల్లి రోడ్డు వరకు సిసి రోడ్ నిర్మాణంతో పాటు విధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. భీమవరంలో తాగునీటి సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని మంత్రి వివరించారు.

---

గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలోని పార్కులను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరులో ఆధునికరించిన మెహబూబ్ ఖాన్ పార్కును ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. అలాగే పచ్చదనానికి కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలియచేస్తూ

వాయిస్ ..34 సెకన్లు

---

ఢిల్లీలోని ఏపీభవన్‌లో నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నిన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం లేకపోవడం, రికార్డుల నిర్వహణలో లోపాలను ఆయన గుర్తి0చి ఆగ్రహం వ్యక్తం చేశారు. లావాదేవీలు పారదర్శకంగా లేకపోవడం, పట్ల మంత్రి అసహనం వ్యక్తంచేశారు. వెంటనే ఆ దుకాణాన్ని సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఢిల్లీలోని తెలుగువారి కోసం ఏర్పాటు చేసిన ఈ దుకాణంలో పరిస్థితులు సరిగా లేవని, ఈ దుకాణాన్ని తామే నేరుగా నిర్వహించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

---

విద్యార్థులుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం కరసవలసలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాన్ని మంత్రి నిన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె పాఠశాల విద్యారులతో సంభాషించి వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,

వాయిస్ ..35 సెకన్లు

---

రాష్ట్రవ్యాప్తంగా ఎంబీఏ- ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఏపీ ఐసెట్ -2025 దరఖాస్తుల గడువు నిన్నటితో ముగిసిందని కన్వీనర్ ఆచార్య ఎం.శశి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 35 వేల దరఖాస్తులు అందాయని అన్నారు. ఈరోజు నుండిఈ నెల 14 వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో , 15 నుంచి 19 వరకు 2 వేల రూపాయల అపరాధ రుసుముతో, 20 నుంచి 24 వరకు 4 వేల అపరాధ రుసుముతో , 10 వేల రూపాయల అపరాధ రుసుముతో 25 నుంచి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల్లో పొరపాట్లను సరిచేసుకునేందుకు ఈ నెల 29, 30 తేదీల్లో విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని తెలియచేశారు.

---

కేంద్రప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి సహకారం అందిస్తోందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. తిరుపతిలో క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ఈరోజు సందర్శించారు. అనంతరం

శివనాధ్ పాత్రికేయులతో మాట్లాడుతూ, తిరుపతి–కాట్పాడి రైల్వేలైన్ అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో మరిన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు కానున్నాయని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ ..27 సెకన్లు

---------------------------

మాజీ ప్రధానమంత్రి భారతరత్న మొరార్జీ దేశాయ్ వర్ధంతిని ఈరోజు జరుపుకుంటూ దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటున్నాం. గుజరాత్ రాష్ట్రంలోని బుల్సార్ జిల్లా భదేలి గ్రామంలో 1896 ఫిబ్రవరి 2 న ఆయన జన్మించారు. ఉన్నత విద్యాభ్యాసం అనంతరం సివిల్ సర్వీస్ కు ఎంపికై కొంతకాలం పాటు బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగిగా చేరారు. మహాత్మాగాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. 1977లో పార్లమెంటు ఎన్నికల్లో జనతాపార్టీ విజయం సాధించడంతో మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఎన్నికై 1979 జులై 28 వరకు ఆ పదవిలో కొనసాగారు. దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తుగా ప్రతిష్టాత్మకమైన 'భారతరత్న' పురస్కారాన్ని కేంద్రప్రభుత్వం మొరార్జీ దేశాయ్ కు ప్రదానం చేసింది. కాగా... మొరార్జీ దేశాయ్ తన 99వ యేట 1995 ఏప్రిల్ 10 న తుది శ్వాస విడిచారు.

---------------------------

నీటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనంతరం జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ తెలిపారు. అనంతపురం ఆకాశవాణి ప్రాంతీయ కార్యాలయంలో పట్టణ గ్రామీణ మంచినీటి సరఫరాపై ఈరోజు నిర్వహించిన "అనంత మిత్ర" ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రోతలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

వాయిస్ 30 సెకన్లు

---------------------------

వేసవి రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం– తిరుపతి మధ్య ఈ నెల 13వ తేదీ నుంచి మే 25 వరకు ప్రత్యేక రైళ్లు నడపనున్నామని విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 13వ తేదీ నుంచి మే 25 వరకు తిరుపతిలో రాత్రి బయలుదేరి వయా విజయవాడ మీదుగా మచిలీపట్నం చేరుకుంటుందని చెప్పారు. తిరుగు ప్రయాణంలో ఈ నెల 14వ తేదీ నుంచి మే 26 వరకు ఇదే రైలు మచిలీపట్నంలో సాయంత్రం బయలుదేరి తెల్లవారుజాము తిరుపతి చేరుతుందని, ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు.

=====================